అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలి

- జడ్చర్లలో ఘనంగా జయంతి
- పాల్గొన్న మాజీమంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్లలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, ఏప్రిల్ 14 : మండలంతో పాటు మున్సిపాలిటీలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి లక్ష్మారెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా కొండేడు, బాదేపల్లి పాతబజార్‌లో అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. లక్ష్మారెడ్డి పాటు బీఆర్ఎస్ శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు, కులసంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం జడ్చర్లలో మాజీమంత్రి మాట్లాడుతూ.. అంబేద్కర్ మన దేశంలో పుట్టడం మన అందరి అదృష్టమన్నారు. ప్రపంచంలోని మహా నీయుల జాబితాలో అగ్రగణ్యుడిగా అంబేద్కర్ ఉన్నారన్నారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి, నవనీతకొండల్, మహేశ్, ఉమాదేవి వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు యాదయ్య, దానిష్, రఘుపతిరెడ్డి, శ్రీశైలంయాదవ్, ప్రణీల్ చందర్, నాగిరెడ్డి, రామ్మోహన్, ఇమ్ము, శంకర్‌నాయక్, పర్వతరెడ్డి, నర్సిములు, అంజిబాబు, మురళి, రమేశ్, కోనేటిన రసిములు, శ్రీనివాస్‌యాదవ్, గిరియాదవ్, వీరేశ్, హఫీజ్, శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ జంగయ్య తదితరులు ఉన్నారు.

హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, ఏప్రిల్ 14 : సమస్త భారతీయుల హక్కుల సాధన కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని మక్తల్ మాజీఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మక్తల్ పట్టణాధ్యక్షుడు చిన్న హనుమంతు అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచినప్పుడే సహకారమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు చిన్నహన్మంతు, మాజీ కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, అన్వర్ హుస్సేన్, నాయకులు రాజుల ఆశరెడ్డి, శంకర్, నర్సింహులు, గాల్‌రెడ్డి, రామలింగం, పేట నరసింహులు, మహమూద్, మన్నన్, కృష్ణ, అమ్రేశ్, అశోక్‌గౌడ్, సాగర్, సాధిక్ పాల్గొన్నారు. అదేవిధంగా గొల్ల, కురుమ యాదవులను ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. కర్నిలో బీరప్ప బండారులో హాజరై పూజలు చేశారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

దామరగిద్ద, ఏప్రిల్ 14 : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో పదివరకు చదువుకున్న పూర్వవిద్యార్థులు సోమవారం 1989-90 బ్యాచ్ దాదాపు 35 ఏండ్ల తర్వాత కలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.

BEFORE THE SOLI ARBITRATER/
ASST.REGISTRAR OF CHITS
AT MAHABUBNAGAR
Arbitration case No. 366 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
M. Prasad and Others ...OPPONENTS
NOTICE
3. A. Vanitha W/o Prakash, Aged: 43 years, Occ: School Asst. Maths, Emp. ID. 1735178, O/o. ZPHS Vemula, Addakal Mandal, Mahabubnagar Dist, Cell No. 7032851737.
5. G. Nerash S/o G. Chennaiah, Aged: 41, Occ: School Asst. Phy. Emp. ID: 1750937, O/o. ZPHS Karni Village, Makthal Mandal, Narayanpet Dist, Cell No. 9492832261.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 19-04-2025 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

ప్రతిలబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు

హన్వాడ, ఏప్రిల్ 14 : ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు పార్టీ నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై లబ్ధిదారులకు ఇల్లు నిర్మించేందుకు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం హన్వాడ రైతుసేవా సహకార సంఘం ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు మంజూరై ప్రతిఒక్కరు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని వారికి సకాలంలో బిల్లులు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిరబోయి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, సింగిల్‌విండో చైర్మన్, వైస్ చైర్మన్ వెంకటయ్య, కృష్ణయ్య గౌడ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	TS07HR-3396	MAHINDRA 475 DI	2020

పై వాహనాలు తేది : 15-04-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్.
V. Krishna Goud 9666685933 | Ziauddin Mohd 9949237303

మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

మహబూబ్‌నగర్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ..

మహబూబ్‌నగర్ రిషి కళాశాలలో..



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ అరుణచ కలెక్టర్ విజయేందిరబోయి

ఘనంగా అంబేద్కర్ జయంతి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లా వ్యాప్తంగా వాడవాడలా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్లు విజయేందిరబోయి, సిక్తా పట్నాయక్ ఆయా కూడలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. కాగా ఎస్పీ కార్యాలయాల్లో ఎస్పీ జానకి అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయల్లో అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

రంగారెడ్డిపల్లిలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

భూత్పూర్‌లో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో..

నారాయణపేటలో ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ పాల్గొన్న దృశ్యం

పాలమూరులో ఎస్పీ జానకి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్‌లో అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పీయూలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న వీసీ శ్రీనివాస్

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవాబ్‌పేట, ఏప్రిల్ 14 : భార్య కాపురానికి రావడం లేదని జీవితంపై విరక్తి చెంది ఎండీ తాజ్ (30) ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మండలకేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై విక్రమ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. తాజ్ అనే వ్యక్తి ఆయేషా అనే అమ్మాయిని గతంలో ప్రేమించి పెళ్లి చేసుకోగా.. ఆరునెలలకే అతడిని వదిలి వెళ్లి పోయినట్లు తెలిపారు. అప్పటినుంచి అతడు తీవ్ర మనస్తాపానికి గురై మద్యానికి బానిస య్యాడని ఎస్సై తెలిపారు. కాగా సోమవారం ఉదయం తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడి సోదరుడు ఎండీ సాధిక్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కిరాణంషాపులో నగదు, బంగారం చోరీ

నంచర్లలో చోరీ జరిగిన కిరాణం షాపు, ఇల్లు

మహ్మదాబాద్ ఏప్రిల్ 14 : మండలంలోని నంచర్ల గ్రామంలో కిరాణం షాపులో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి బంగారం, కొంత నగదు ఎత్తుకెళ్లినట్లు మహ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నంచర్ల గ్రామంలో కోమటిశివ గోపాల్ కిరాణం షాపునకు సోమవారం మధ్యాహ్నం ఓ బైక్ పై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి వాటర్ బాటిల్ కొను గోలు చేశారు. అనంతరం కిరాణంషాపులో ఇంట్లో పరిసరాలను గమనించి ఎవరు లేరని గమనించి శివగోపాల్ కోడలు మోహంపై మత్తు మందు స్ప్రే చేసి ఇంట్లో ఉన్న బీరువా తీసి నగదు, మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసుతో పాటు మరి కొంత బీరువాలో బంగారం ఎత్తు కెళ్లినట్లు బాధితులు తెలిపారు. మొత్తం ఎంత చోరీ జరిగిందన్న విషయం విచారణ అనంతరం తెలియనుందని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలానికి సీఐ గాంధీనాయక్, క్లూస్ టీం వచ్చి వివరాలు సేకరించారు. బాధితుల నుంచి ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చలో వరంగల్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చలో వరంగల్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హన్వాడ, ఏప్రిల్ 14 : ఈ నెల 27న చలో వరంగల్ సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రతిగ్రామం నుంచి అధికసంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నరేందర్ మాజీ వైస్ఎంపీపీ కొండల క్షయ్య, నాయకులు నాగన్న, జంబులయ్య, బసిరెడ్డి, మాధవులుగౌడ్, బాలకృష్ణయ్య, ఆంజనేయులు, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం

మహ్మదాబాద్/ గండీడ్, ఏప్రిల్ 14 : నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం గండీడ్ మండలంలోని సాలార్‌నగర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరై ఆయన మాట్లాడుతూ.. మంగళూరం ఉదయం 10గంటలకు పరిగి బృందావన్ గార్డెన్ నందు నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశం ఉంటుందని కావున గండీడ్, మహ్మదాబాద్ మండలాల నుంచి బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. గండీడ్ మండలంలో సాలార్‌నగర్‌లో అమ్మతలింగేశ్వర స్వామి, గణపతి, నందీ తదితర ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆయన హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీవైస్ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్, గ్రంథాలయాల మాజీచైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటాంరెడ్డి, గోపాల్ రాంరెడ్డి పాల్గొన్నారు

రాజ్యాంగ పరిరక్షణబాధ్యత మనందరిది

మాట్లాడుతున్న ప్రముఖ న్యాయవాది బెక్కం జనార్ధన్

పాలమూరు, ఏప్రిల్14 :ప్రపంచంలోనే గొప్పదైన భారత రాజ్యాంగం ఆపదలో చిక్కుకుందని దాన్ని పరిరక్షించుకునే బాధ్యత జాతి జనులపైనే ఉందని ప్రముఖ న్యాయవాది బెక్కం జనార్ధన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనిరర్ కళాశాలలో తెలంగాణ సాహితి మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగం పరిరక్షణ అంశంపై నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని తూట్లు పొడిచేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వల్లా భాషుం జనార్ధన, జిల్లాధ్యక్షుడు ఖాజా మైనొద్దీన్, వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ వెంకట రెడ్డి, గౌరవ అధ్యక్షుడు జగపతిరావు, కార్యదర్శి కళాదాసు, ప్రచారకార్యదర్శి ప్రమోద్‌కుమార్, కవులు, పాల్గొన్నారు.

దళారులకు అమ్మిమోసపోకండి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, ఏప్రిల్ 14 : రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం సింగిల్‌విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే భూత్పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, తాసీల్దార్ జయలక్ష్మి, కమిషనర్ నూరుల్‌నజీబ్, ఏవో మురళీధర్, సీఈవో రత్నయ్య పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రధాన లక్ష్యం

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 14 : గ్రామాలా భివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సూచించారు. అడ్డాకుల మండలంలోని శాఖాపూర్ గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి, జెడ్పీ ఉన్నత పాఠశాల మరమ్మతు పనులకు, ప్రహరీ నిర్మాణానికి, వాల్మీకి, ఎస్సీ సామూహిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కాటవరంతండాలో వివిధ పూజా కార్యక్రమాలకు పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో నాగిరెడ్డి, శ్రీహరి, విజయమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

అర్ధరాత్రి జేసీబీలతో హోటల్ కూల్చివేత

ధ్వంసమైన హిల్‌పార్క్ హోటల్

బాలానగర్, ఏప్రిల్ 14: జాతీయ రహదారిపై బాలానగర్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఉన్న ఓ హోటల్‌ను ఆదివారం అర్ధరాత్రి కొందరు జేసీబీలు, హిటాచీలతో కూల్చివేశారు. ఎస్సై లెనిన్ కథనం ప్రకారం.. అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో రహదారిని ఆనుకుని ఉన్న హిల్‌పార్క్ హోటల్ ఎదుట భాగాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీలతో కూల్చేశారు. హోటల్‌లో పనిచేసే సిబ్బంది, సెక్యూరిటీ గార్డు, పనిచేసే లేబర్‌ను బెదిరించి కూల్చేశారు. ఉదయం ఘటనా స్థలాన్ని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్సై లెనిన్ పరిశీలించారు. హోటల్ యజమాని జావేద్‌అలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా జావేద్‌అలీ హోటల్ సమీపంలోని కొంత స్థలాన్ని 2003లో మహ్మద్ యూసుఫ్ అనే వ్యక్తికి అమ్మాడని, సదరు స్థలాన్ని శంషాబాద్‌కు చెందిన భాస్కర్ అనేవ్యక్తి అమ్ముకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జరిగిన గొడవల కారణంగానే భాస్కర్ హోటల్‌ను ధ్వంసం చేసినట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వక్ఫ్ బిల్లును ఎత్తివేయాలంటూ మైనార్టీల నిరసన

మహబూబ్‌నగర్‌లో నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 14: వక్ఫ్ చట్టానికి కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణను వ్యతిరేకిస్తూ సోమవారం మహబూబ్‌నగర్‌లో ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మహబూబ్‌నగర్ ముస్లిం పర్సనల్ లా బోర్డు నేతృత్వంలో మైనార్టీ సంఘాలు శాంతియుత భారీ ర్యాలీతో జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల్లో నిరసనలు తెలిపారు. తెలంగాణ చౌరస్తాలోని బాబు జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహం వద్ద జరిగిన ధర్నాలో వంద లాది మంది ముస్లింలు పాల్గొన్నారు. వక్ఫ్‌చట్టం సవరణ రాజ్యాంగ విరుద్ధమని, ముస్లింల ఆర్థిక మూలాలను దెబ్బతీయడానికే ఈ చట్టసవరణ చేశారని విమర్శించారు. చట్ట సవరణను ఉపసంహరించుకోక పోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, ఏప్రిల్ 14 : పట్టణ కేంద్రంలో సోమవారం మైనార్టీ నాయకులు వక్ఫ్ బోర్డును ఎత్తి వేయాలనే బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు వక్ఫ్ భూములపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవడం సమంజసం కాదని ప్లెక్సీలతో ర్యాలీని నిర్వహించారు. కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వీధుల గూండా ర్యాలీని నిర్వహించి, చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అహ్మద్, ఖాసీం, ఖాదర్, జమీర్, అస్లం, యాసీన్, సాబేర్, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మైనార్టీ నాయకులు

ద్యావరగుట్ట పైనే తిష్టవేసిన చిరుతలు

- గుట్ట సారంగంలోనే ఆవాసం
- భయాందోళనలో రైతులు
- చేతులెత్తేసిన అటవీ అధికారులు

నవాబ్‌పేట, ఏప్రిల్ 14 : మండలంలోని యన్మన్‌గండ్ల గ్రామ సమీపంలోని ద్యావర గుట్టపై ఐదు రోజులుగా చిరుతలు తిష్ట వేసుకొని కూర్చున్నాయి. ఎక్కడి నుంచి వచ్చాయో..తెలియదు కానీ ద్యావర గుట్టపైనే ఆవాసం ఏర్పర్చుకున్నాయి. గుట్ట ప్రాంతం ఎత్తుగా ఉండి.. లోపల గుహల్లాగ ఉండడంతో వాటిని చిరుతల నివాస స్థావరాలుగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. గుహల్లో నుంచి ప్రతిరోజూ బయటకు రావడంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళనం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నాడు కూడా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం వరకు గుహల్లో నుంచి బయటకు వచ్చి గుండ్లపై కూర్చొని సేదతీరాయి. ఇదే విషయమై రెండు రోజుల కిందట అటవీ అధికారులు యన్మన్‌గండ్లకు వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎలాగైనా చిరుతలు ఇక్కడి నుంచి పంపించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరగా.. అధికారులు అందుకు ససేమిరా చెప్పారు. వన్యప్రాణులను బంధించకూడదని వివరించారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు కలిగిస్తే.. అప్పుడు తమ ఉన్న తాధికారుల ఆదేశాను సారం చర్యలు తీసుకుంటామన్నారు.

చిరుతలు అక్కడి నుంచి వెళ్లిపోతాయని తెలిపారు. కానీ వారు చెప్పి నాలుగైదు రోజుల వుతున్నా..నేటికీ అవి అక్కడి నుంచి కదలడం లేదు. పశువులు, మనుషులపై దాడులు చేస్తే గానీ వాటిపై చర్యలు తీసుకోరా..అంటూ రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు స్పందించి చిరుతలను అక్కడి నుంచి తరలించాలని కోరుతున్నారు.

యన్మన్‌గండ్ల ద్యావరగుట్టపై సేద తీరుతున్న చిరుత

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి

- అగ్నిమాపక వారోత్సవాలపై ప్రజల్లో చైతన్యం
- అగ్నిమాపక అధికారి రాజేందర్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీఐ, అగ్నిమాపకశాఖ సిబ్బంది

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 14 : అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రజల్లో చైతన్యం కల్గించనున్నట్లు జడ్చర్ల అగ్నిమాపకశాఖాధికారి రాజేందర్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సోమవారం జడ్చర్ల అగ్నిమాపకశాఖ కార్యాలయంలో మొదటగా అగ్నిమాపక విధుల్లో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తర్వాత సీఐ కమలాకర్ చేతుల మీదుగా అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అదేవిధంగా అగ్నిమాపక పరికరాల ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి ఈనెల 20వతేదీ వరకు జరుగనున్న అగ్నిమాపక శాఖ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణాలతో పాటు గ్రామాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. షాపింగ్‌మాల్స్, సినిమా థియేటర్లు, ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్లతో పాటు పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన శిబిరాలను నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రాఘవేందర్, లక్ష్మీకాంతరెడ్డి, నవీన్‌కుమార్, రాజేశ్, పోలీసు విభాగం ఎస్సైలు జయప్రసాద్, మల్లేశ్ పాల్గొన్నారు.

భూ తగాదాలను కోర్టులో పరిష్కరించుకోవాలి

నారాయణపేట, ఏప్రిల్ 14 : కోర్టు ద్వారా భూ తగాదాలను పరిష్కరించుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ సూచించారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నాలుగు ఫిర్యాదులు రాగా, బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి పరిష్కరించాలని ఫోన్‌లో సంబంధిత సీఐలు, ఎస్సైలకు ఎస్పీ ఆదేశించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
CHANGE OF NAME
★ I, BAKKOLLA SWAPNA W/o BAKKOLLA KESHAVULU, R/o H.No: 41-241/3, Teachers Colony, Wanaparthy Town and Dist., Telangana, hereby State that my name was recorded in my Husband's Passport No.M7278240 as BAKKOLLA SWAPNA. My actual and correct name is CHEERLA SWAPNA W/o BAKKOLLA KESHAVULU.
NT-MBNR
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748